# సువార్తికుడు
## (The Evangelist)
## ఉపోద్ఘాతము

యేసు తన సంఘమును కట్టుటకు మూలరాయి అయిన తరువాత మొదట సువార్తికుని ద్వారా పునాదిరాయి వేయబడినది. కొరింథులో పౌలు చేసినది ఇదే ( 1 కొరింథీ. 3:10; 2 పేతురు 1:16-21). అతడు దేవుని రాజ్యమును గూర్చి బోధించి నాడు (లూకా 4:43; అపొ. కార్య.. 19:8). పరిశుద్ధాత్మతో బోధకుని యొక్క మార్పు మరియు సంబంధము "మొదటి ప్రాముఖ్యతకు" తరువాతది అవుతుంది. (1 థెస్స. 1:5; 2 తిమోతి 2:1-7). ఒక బోధకుడు లేక సువార్తికుడు తనను తాను ప్రశ్నించుకొన వలసిన కొన్ని ప్రశ్నలు:

బోధించుటను వృత్తిగా చేసికొనవలెనా లేక తాత్కాలిక పనిగా చేసికొనవలెనా (ఎఫెసీ. 4:1; 1 తిమోతి 4:15,16)? రోమా 12:4-8లో చెప్పబడిన పనుల నుండి క్రైస్తవులందరూ వారి తాత్కాలిక (విరామ) పనులను ఎన్నుకొనవలెను.

సహాయము పొందుటకు నేను బోధించవలెనా? "మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకుల వలె ఉండక" (2 కొరింథీ. 2:17) అని పౌలు చెప్పినాడు.

నేను యేసు కొరకు శిష్యులను తయారు చేస్తున్నానా లేక నా కొరకు శిష్యులను తయారు చేసుకొంటున్నానా (1 కొరింథీ. 1:12,13; 3:5)?

నా కొరకు నా కుటుంబము కొరకు భవిష్యత్ గూడును సంపాదించుకొనజూచు చున్నానా లేక సువార్త ప్రకటించుటకు క్రొత్త స్థలాలకు వెళ్ళుటకు చూచుచున్నానా(రోమా 15:19-22)? సంఘమునకు ఎప్పుడూ ఉపదేశకుల అవసరత ఉంటుంది (గలతీ. 6:6). నశించిన వారికి బోధించుటకు, ఉపదేశించుటకు సంఘమునకు పెద్దల అవసరత ఉంది (1 తిమోతి 5:17). సంఘమునకు ఉపదేశించుటకు పెద్ద సిద్ధముగా ఉండవలెను. ఈ పాఠములో సువార్త బోధకుడిగా గుర్తింపుపొందిన సువార్తికులను గూర్చి మనము చదువుతున్నాము.

యేసుక్రీస్తుతో సహ నిర్మాణకుడిగా, నేను సంఘము కొరకు పెద్దలను, పరిచారకు లను సిద్ధపరచు ప్రయత్నం చేస్తున్నానా లేక సంఘమును నా ఆధీనములో ఉంచుకొన జూచుచున్నానా (2 కొరింథీ. 11:19,20)?

నా నాయకత్వస్థితి "తువ్వాలు, పళ్ళెము" నాయకత్వమైయున్నదా లేకా ప్రజలపై అధికరమును పొందుటకు "అగ్రపీఠము"ను వెదకునదైయున్నదా? దయచేసి మొదటి భాగము, మొదటి పాఠమును తిరిగి చూడండి. బోధకునియొక్క బోధించు ఉద్దేశము, ప్రభువు సంఘము యొక్క నిర్మాణములో విజయము మీదో లేక అపజయము మీదో కచ్చితముగా ప్రభావాన్ని చూపిస్తుంది.

ఈ చివరి పాఠములో, ప్రభువు సంఘము కట్టుటకు పౌలు అతని జతపనివారు దేవుని వాక్యమును నాటిన సంఘములను గూర్చి అధ్యయనము చేయుదము. రోమాలో దేవుని రాజ్యమును బోధించుటకు, అతని లక్ష్యమును నెరవేర్చక ముందు పౌలు పత్రికలు వ్రాసిన సంఘములను మనము దృష్టించుదము (రోమా 1:13; అపొ. కార్య. 28:30,31). అతడు పత్రికలు వ్రాసిన సంఘములను పునర్వీక్షించుట ద్వారా, ఒక సువార్తికుని యొక్క పనిని గూర్చి మనము తెలిసికొనవచ్చును.

ఈ గ్రంథకర్త వ్రాసిన "దేవుని రాజ్యము" అను పేరుగల పుస్తకము నుండి తీసికొనవబడిన సంగ్రహణ. ఐదవ భాగము, పదమూడవ పాఠము చూడండి.

ఈ క్రింది లేఖనాల అధ్యయనం వల్ల ప్రకటించువారు మరియు సువార్తికుడు అనే అంశానికి సంబంధించిన వివరణ మనకు లభిస్తుంది. పరిచారకుడు అనే మాటను కూడ మనం ఆలోచించుదాం. ఎందుకంటే, సహాయం పొందుతున్న కొందరు వ్యక్తులు పరిచారకులుగా గుర్తింపు పొందుతున్నారు. దీనిని కూడా చూద్దాము.

- ప్రకటించువాడు (preacher) కెరుస్ (KERUX) ప్రకటన చేయువాడు (1 తిమోతి 2:7; 2 తిమోతి 1:11; 2 పేతురు 2:5).
- ప్రకటించువాడు (preacher)కెరుస్ (KERUS)కేకవేయుట (to cry), లేక ప్రకటన చేయుట (proclaim) (రోమా 10:14).
- ప్రకటించుట (preaching)కెరుస్సో (KERUSSO)కేకవేయుట లేక ప్రకటన చేయుట (మత్తయి 3:1; 4:17,23; 2 కొరింథీ. 1:19).
- ప్రకటించెను (Preached) కటాజెలో (Kataggelo) వివరంగా చెప్పుట (to tell thoroughly) (అపొ. కార్య. 4:2; 1 కొరింథీ. 9:14; కొలొస్స. 1:28).
- సువార్తికుడు (evangelist) ఎవాంజెలిస్టెస్ (EVANGELISTES) మంచి వర్త మానాన్ని ప్రకటించేవాడు (one who announces good tidings) (అపొ. కార్య. 21:8; ఎఫెసీ. 4:1; 2 తిమోతి 4:5).
- పరిచారకుడు (minister) డయాకొనెస్ (DIAKONES) ప్రయాసపడేవాడు (laborer) సేవచేసేవాడు (Ministrant) పరిచర్య చేసేవాడు (deacon) (1 కొరింథీ. 3:5; 2 కొరింథీ. 3:6; 6:4; 11:23).
- పరిచారకుడు (minister) హ్యూపెరేట్స్ (HUPERETES) పడవనడుపు వానికి సహాయకుడు (an under rower) ఉపచారం చేసేవాడు (assistant), సహాయం చేసేవాడు (helper) (లూకా 1:2; అపొ. కార్య. 13:5; 26:16;1 కొరింథీ. 4:1).

సువార్త ప్రకటన అనే ఘనమైన పని జరగించే వారు అంటే సువార్తికులు ఏమై ఉన్నారో పైన వివరించిన మాటల అర్థం తెలియజేస్తుంది. వారి పనిని వారు చేయటానికి నశించిన వారితోనే వారు ఎక్కువగా సంబంధం పెట్టుకోవాలి. నశించిన వారి దగ్గరకు సువార్తికులను పంపాలి లేదా వీరి దగ్గరకు నశించిన వారిని తీసికొనిరావాలి.

సంగ్రహణ ముగింపు

## పాఠము

అపొస్తలుల కార్యముల వృత్తాంతములలో, సంఘములకు పౌలు వ్రాసిన పత్రికల న్నిటిలో, సువార్తికుడు లేక బోధకుని యొక్క పాత్రను గూర్చిన శ్రేష్టమైన ఉదాహరణలు మనము కనుగొంటాము. అయినప్పటికి, థెస్సలొనీకయులకు వ్రాసిన అతని పత్రిక, సువార్తికుడు మరియు అతడు సువార్త చెప్పిన ప్రజల యొక్క అసలు కలయిక బయలుపరచబడినది. పౌలు తన మొదటి పత్రిక ఉపోద్ఘాత అధ్యాయములలో పౌలు రెండు నిర్దిష్టమైన వాక్యములను చెప్పినాడు.

**“దేవునివలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడినసంగతి... మీరెరుగుదురు.” 1:4,5**

**“సహోదరులారా, మీ యొద్ద మా ప్రవేశము వ్యర్థము కాలేదు....మీకు తెలియును.” 2:1,2**

పై ప్రకటనల ననుసరించి అతడు, సువార్తికుల పాత్రను మరియు సంఘము యొక్క బాధ్యతను చిత్రించినాడు. అతడునుకొనిన రెండింటిని ఈ విధముగా నిజమని నిరూపించుటకు అతడు చూచినాడు. సంఘసభ్యులను దేవుడు ఎన్నుకొన్నాడని పౌలు నకు తెలుసు, ఎలా? ఒకటి, అతని సువార్తీకరణ జట్టు, పరిశుద్ధాత్మశక్తితో మాటల రూపములో వారికి సువార్తను అందించినారు. బోధకులు, వారు బోధించిన అదే సువార్త ద్వారా లోతుగా ఒప్పింపబడినారు; కాబట్టి, వారు ఏమి మాట్లాడినారో దాని ప్రకారము నడచినారు (1 థెస్స. 1:5). రెండు, సభ్యులు, ‘‘పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో.... వాక్యమునంగీకరించిరి.’’ 1 థెస్స. 1:6

థెస్సలొనీకయను సువార్తికులు దర్శించిరని అతడు చెప్పిన దానిని గూర్చి అతని వాదము, ‘‘వ్యర్థము కాలేదు’’ అనునది, పనిలో ఉన్న యోగ్యమైన బోధకుని యొక్క భావోద్రేక చిత్రమును మనకిస్తుంది. దయచేసి, వ్యర్థము కాని సువార్తీకరణ ప్రయత్న ములో బోధకుని యొక్క పాత్రను గూర్చి నీ సొంత జాబితాను తయారుచేయుము. దయచేసి, చేతిలో పేపరు,పెన్సిలు పట్టుకొని 1 థెస్స. 2:1-12 చదువుము. గొప్ప ఉప ద్రవమందు వారు బోధించినారని గమనించుము. వారు పారదర్శకముగా ఉన్నారు. అనగా, వారికి అపవిత్ర ఉద్దేశములు లేవు, యుక్తులులేవు, పొగడ్తలులేవు, దురాశలేదు మరియు మనుష్యుల నుండి మెప్పులేదు.

వారి స్వంత అవసరతల కొరకు వారి స్వహస్తములతో కష్టపడి పనిచేసినారు. థెస్సలొనీకయలో ఉన్న పౌలునకు ఫిలిప్పీ సంఘము కొంత సహాయము పంపినది (ఫిలిప్పీ. 4:16). బోధకులు, ఉపదేశకులు సహాయము పొందు అవకాశము కలిగి యున్నారు. అయితే, ఒక ఉద్యోగిగా ఒక వ్యక్తికి సహాయమెప్పుడూ ఇవ్వబడలేదు. సువార్త ప్రకటించుట వృత్తికాదు (1 కొరింథీ. 9:7-18). బోధ మరియు ఉపదేశము; క్రీస్తు శరీరములో సేవచేయుటకు ఎన్నుకొను క్రైస్తవుని పని, లేక పిలుపు అయ్యి ఉన్నది.

బోధించుట కొరకు బోధకునికి జీతమివ్వవలెనని బైబిలులో ఎక్కడా చెప్పబడ లేదు. స్పష్టముగా కొంతమంది జీతము కొరకు బోధించినారు, ఇంకా కొందరలాచేయ వచ్చును. అయితే అపొస్తలుడైన పౌలు ఇలాంటి వారిని గూర్చి సంఘమును హెచ్చరిం చినాడు (రోమా 16:17-20). ఉపదేశము మరియు బోధ చేసిన తరువాత సహాయము అందినది (1 తిమోతి 5:17,18).

కార్యము విజయవంతమవుటకు కచ్చితముగా సహకరించు బోధకుని యొక్క లక్షణము, నశించిన వారి కొరకు వారి యోగ్యమైన ప్రేమ. ఈ యోగ్యత తలిదండ్రుల ప్రేమ వంటింది, అది అగాపె (ప్రేమ)తో సమానముగా ఉంటుంది. క్రొత్తగా మార్పు చెందిన వారికి పౌలు తల్లి, తండ్రి వలె సేవచేసినాడు (1 థెస్స. 2:7,12). అయితే, ఈ యోగ్యమైన ప్రేమ కూడ రక్షించు విశ్వాసమును పుట్టించదు. వినువారి హృదయము లోనికి దేవుని వాక్యము మార్గమును కనుగొనక పోయినట్లయితే, యేసు చూపిన ప్రేమ అంతా కూడ వారిని రక్షించలేదు ( రోమా 10:17).

ఒకని సువార్తీకరణ ప్రయత్నములు వ్యర్థము కాలేదని నిరూపించుట కొరకు, బోధించిన వారిని తిరిగి దర్శించి ఉపదేశించవలసిన అవసరత కలిగి ఉన్నది. సంఘ నిర్మాణము కొరకు బోధింపబడిన దేవుని రాజ్యపు అదే సందేశమును మరల మరల బోధింపవలసిన అవసరమున్నది (అపొ. కార్య. 20:25). సభ్యులు తమ్మును తాము వారి జీవితములకు అన్వయించుకొనిన క్రింది స్థాయికి ఉపదేశకుడు తన ఉపదేశ ములను తీసికొని వస్తాడు. పౌలు అన్యులకు అపొస్తలుడుగా నియమింపబడినాడు. అతడు బోధకుడుగా, ఉపదేశకుడుగా పనిజేసినాడు (1 తిమోతి 2:7).

ఈ పద్ధతిలో ఒక బోధకుడు లోకములో ఉన్న పాపులను సువార్తద్వారా కంటు న్నాడు, మార్పు చెందినవారు ‘‘శిశుదశ’’లో ఉన్నప్పుడు అతడు తండ్రి పాత్రను తీసు కొంటాడు (1 కొరింథీ. 3:2; 4:15-17). సువార్తీకరణకు అగాపే (ప్రేమ)ను అన్వయించి నప్పటికి, అనేక వేదనలు తీసికొని రావచ్చును, అది పిలుపులో భాగమైయున్నది.. యేసు కొరకు పౌలు చేసిన సువార్తీకరణకు ఈ లక్షణమును ఆపాదించినాడు. ఇది చాలా వత్తిడితో కూడుకొన్నది, అది ‘‘విజయవంతముగా బోధించుట’’లో భాగమై యున్నది. రాజ్యమును బోధించుట, ఉపదేశించుట ద్వారా యేసుతో

కట్టుటకు పౌలు పనిచేసిన సంఘములకు అతడు వ్రాసిన పత్రికల నుండి సంగ్రహింపబడిన క్రింది లేఖనములను వినండి.

*ఓ కొరింథీయులారా, అరమరలేకుండా మీతో మాటలాడుచున్నాను, మా హృదయము విశాల పరచబడి యున్నది. మీ యెడల మా అంతఃకరణము సంకుచితమైయుండలేదు. గాని మీ అంతఃకరణమే సంకుచితమైయున్నది. మీ యెడల మాకున్న అంతఃకరణము నకు ప్రతిఫలముగా మీరును మీ హృదయములను విశాల పరచుకొనుడి; మీరు నా పిల్లలని మీతో ఈలాగు చెప్పుచున్నాను.*
*2 కొరింథీ. 6:11-13*

*నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది. మిమ్మును గూర్చి యెటుతోచక యున్నాను, నేనిప్పుడే మీ మధ్యకు వచ్చి మరియొక విధముగా మీతో మాటలాడగోరుచున్నాను.* *గలతీ. 4:19,20*

*సహోదరులారా, మేము శరీరమును బట్టి కొద్దికాలము మిమ్మును ఎడబాసియున్నను, మనస్సును బట్టి మీ దగ్గరగా ఉండి, మిగుల ఆపేక్షతో మీ ముఖము చూడవలెనని మరియెక్కువగా ప్రయత్నము చేసితిమి. కాబట్టి మేము మీ యొద్దకు రావలెనని యుంటిమి; పౌలను నేను పలుమారు రావలెనని యుంటిని గాని సాతాను మమ్మును అభ్యంతరపరచెను. ఏలయనగా మా నిరీక్షణయైనను ఆనందమైనను అతిశయ కిరీటమై నను ఏది? మన ప్రభువైన యేసు యొక్క రాకడ సమయమున ఆయన యెదుట మీరే గదా. నిశ్చయముగా మీరే మా మహిమయు ఆనందమునై యున్నారు.*
*1 థెస్స. 2:17-20*

తన సువార్తీకరణ యొక్క విజయము, యేసు ప్రత్యక్షమైనప్పుడు ఆయనతో తన సంబంధముతో కలిసి ఉంటుందని పౌలు యొక్క ఊహ. ఒక సువార్తికుడు తన పరిచర్య యొక్క ఈ దృశ్యమును నిర్వహించగలిగినట్లయితే, బోధించుట కొరకు పౌలు రుచికి సమానమైన ఆసక్తిని ఇది పుట్టిస్తుంది.

దేవుడు లేకుండ జీవితమును కోల్పోయిన ఎవరో ఒకిరిని ప్రేమించుటకు నిర్ణ యించు కొనుటలో గొప్ప ఇబ్బందున్నది. ఒక సువార్తికుడు ఈ ప్రజలను ప్రేమించుటకు నిర్ణయించు కొనవలెను, లేనిచో క్రీస్తు శరీరములో సేవ చేయుటకు మరొక వృత్తిని ఎన్నుకొనవలెను. క్రైస్తవులు ప్రేమ స్వరూపులవుటకు తిరిగి ప్రేమించని వారిని ప్రేమిం చుట ఒక్కటే మార్గము, ఏదో ఒక విధముగా ప్రతి క్రైస్తవుడు యేసు పరిచర్యలో భాగమైయుండవలసిన అవసరం ఉన్నది. మనలో ప్రేమ ఒక భాగముగా లేని క్రైస్త వులు, ఎవరికి సువార్త ప్రకటిస్తున్నారో వారు ఏ స్థితిలో ఉన్నారో అదే స్థితిలో ఉన్నట్లు (1 యోహాను 4:16). సువార్త ప్రకటించుట నశించిన వారిని రక్షించుటకు ఒక ప్రేమ కార్యమైయున్నది, మరియు రక్షింపబడిన వారిని క్షేమముగా ఉంచుతుంది.

మొదటి శతాబ్దములో, అపొస్తలులు మరియు ఇతర ఆత్మ వరములు కలిగిన క్రైస్తవులు, తమకు తాము సువార్తికులు మరియు వ్రాయబడిన వాక్యమును అందించు వారు అనువారిపై ఆధికృత కలిగియున్నట్లు మనము గుర్తించినాము. ఇంకా సువార్తీ కరణ యొక్క సూత్రము అదే విధముగా ఉన్నది. నశించిన దానిని వెదకి రక్షించు ఆయన పనిపై యేసు ఇంకా రాజుగా ఉన్నాడు. మనమాయన జట్టులోని సభ్యులమై యున్నాము. దేవుని మరియు యేసుక్రీస్తు యొక్క రాజ్యసందేశము ఇంకా ప్రకటింప బడవలెను (అపొ. కార్య.20:25). "సంఘభవనమునకు బయట" ఉన్న జనసమూహము నకు అభ్యాసముగా ఈ సందేశము ప్రకటింపబడుతూ ఉండవలెను.

*మరియు ప్రయోజనకరమైనది ఏదియుదాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించుచు,దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచవలెనని, యూదులకును గ్రీసు దేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చుచుంటినో ఇదంతయు మీకు తెలియును.* *అపొ. కార్య. 20:20,21*

నశించిన వారిని రక్షించు సూత్రము నేడుకూడ అదే విధముగా ఉన్నది; పాపులు "మారుమనస్సు పొంది దేవుని వైపు తిరిగి ప్రభువైన యేసునందు విశ్వాసముంచవలెను." శ్రోతలను సంపాదించుకొనుటకు సువార్తికులు కుంటివారిని స్వస్థపరచలేరు; అయినప్ప టికి, గాలి తరంగాలను ఉపయోగించుట అర్థము చేసికొనుటకు దేవుడు మానవ జాతిని అనుమతించినాడు. మనుష్యులు ఇంతకు ముందు కంటె సమాచార మాధ్య మాన్ని ఎక్కువగా కలిగియున్నారు. సంవత్సరం, సంవత్సరానికి అది ఇంకా మెరుగవు తుంది. ఇంతకు ముందు భూమిపై నివసించిన ప్రజలకంటె, సువార్త ప్రకటించుటకు ఇప్పుడింకా ఎక్కువ మందిని మనము కలిగియున్నాము. యేసు క్రీస్తు యొక్క సువార్త ప్రణాళికకు సహాయపడుటకు, పని చేయుటకు మనము ఇంకా ఎక్కువ సంఘ సభ్యులను కలిగియున్నాము. వ్రాత రూపకముగా పరిశుద్ధాత్మ చేతయేసు ద్వారా మనకు పూర్తి సువార్త అందించబడినది (యోహాను 16:13;2 తిమోతి 3:16, 17). దేవుని రాజ్య ఫలములు ఫలించకుండునట్లు సంఘమును నిలిపి ఉంచున దేమిటి (మత్తయి 21:43)? క్రీస్తు కొరకు సంఘము సువార్తికుడు అతని సమస్తదళము బాధననుభవించ వలసియున్నది (2 తిమోతి 3:5).

నూతన నిబంధనలో భాగముగా శ్రమను అంగీకరించని ఒక క్రైస్తవుడు అతను లేక ఆమె పాపమును జయించినవారు కారు (1 పేతురు 4:1). దేవునిరాజ్యము కొరకు ఫలమును అభివృద్ధి చేయుటలో శ్రమ ఒక ముఖ్యభాగమైయున్నది (హెబ్రీ. 12:4-11). లోకములోనికి వెళ్ళి శ్రమను అనుభవింపని బోధకుడు, బహుశా, దేవుని కుమారుల అభివృద్ధి కొరకు దేవుని నూతన నిబంధనను బోధించడు.

2 కొరింథీ. 1:3-11లో పౌలు కొరింథీయుల కొరకు మరియు మన కొరకు క్రియ జరిగించినాడు. అతని సూచన ఏమంటే, ఓదార్పు, శ్రమ రెండూ ఒకే ప్రణాళికయై యున్నవి. ఒకటి లేకుండ రెండవ దానిని మనము కలిగియుండలేము. తన సువార్తీకరణ ఫలము కొరకు దుఃఖపడి శ్రమపడని

బోధకుడు, నూతన నిబంధనలో బోధకుడిగా వివరించబడలేదు (2 కొరింథీ. 2:2-5; 4:15; 5:11,12; 7:8,9).

క్రైస్తవుల కొరకు పౌలు శ్రమపడుచుండగా, తనకు తాను సహాయపడుటకుఅతడు తన చేతులతో పనిచేసినాడు (2 కొరింథీ. 11:7-12). అతనేమైనా పిచ్చివాడా? కాదు, దేవునివాక్యముద్వారా వివరించబడినట్లుగా, అతడు ఒక బోధకుడు, సువార్తికుడు (1 కొరింథీ. 9:15-18; 2 కొరింథీ. 5:13). ఎద్దు తన పనికి ఫలమును పొందుతుంది (1 కొరింథీ. 9:9). "అంత్య దినము"లలో సహాయము పొందుతున్న ఎవరికైనా ఇది దైవిక సూత్రమైయున్నది.

యేసు సేవ యొక్క ప్రతిఫలమునందు మన నిరీక్షణ ఉన్నప్పుడు, ఒక సువార్తి కుడు బాధననుభవించుట సహించగలగవచ్చును. మన కార్యములలో మన విశ్వాసము నుంచుటకు అది తగినంత బలముగలది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

**ఎ. ఉపోద్ఘాతము.**

1. తన సంఘమును కట్టు ఉద్దేశముతో యేసు మూలరాయి అయిన తరువాత, యేసుకు అనుగ్రహింపబడి సాధారణముగా పునాదిరాయి వేయువారెవరు?
2. పునాది వేయుటను గూర్చి బోధించడం సరైన బోధ కొరకు చాలా ప్రాముఖ్యమై ఉన్నది. బోధకుని యొక్క శీలమును గూర్చి ప్రాముఖ్యమైదేది?
3. వ్యాపారములాగా సువార్త బోధించటం, వృత్తిలాగా సువార్తబోధించటం ఈ రెండింటి మధ్య వ్యత్యాసమేమి? వృత్తిలాగా అను మాట యొక్క ఉపయోగము కొరకు ఎఫెసీ. 4:3 చూడండి.
4. బోధించు ఒక వ్యక్తి "నా సంఘము" అని మాట్లాడినప్పుడు, అతడు ఎవరి కొరకు శిష్యులనుసంపాదించ చూచుకొనుచున్నాడు?
5. అనేక సంఘములలో "బోధకుని మాయ" అనునది ఏ ఉద్దేశములో ప్రబలి పోతుంది?

**బి. పాఠము.**

1. థెస్సలొనీకయలో పౌలు చెప్పిన రెండు వాక్యము లేమిటి? రెండు జాబితాలు ద్వారా సత్యమని నిరూపించినదేమిటి? ప్రతి జాబితాలో ఏమి చెప్పబడినది?
2. రెండు జాబితాలలోని ప్రజలు ఉపయుక్తముగా మరియు ఫలవంతముగా ఉండవలసిన అవసరం ఏమిటి?
3. పౌలు క్రొత్త ప్రాంతములో సువార్త ప్రకటించినప్పుడు, ఇతర ప్రాంతములలో స్థాపింపబడిన సంఘములు ఎందుకు సహాయం చేయలేదు? తన్నుతాను పోషించుకొనుటకు పౌలు ఎందుకు కష్టపడినాడు?
4. పౌలునకు కొంత సహాయము చేసిన సంఘము పేరు చెప్పుము.
5. అపొస్తలుడైన పౌలు ఏర్పాటు చేసిన పద్ధతి ప్రకారము సువార్త ప్రకటించు ఒక వ్యక్తి సమస్తము నెరవేర్చినను, సువార్త విన్నవ్యక్తి ఎందుకని రక్షింపబడడు? అతనిని లేక ఆమెను ఏమి రక్షిస్తుంది?
6. బోధించటము కంటే, ఉపదేశించుటకు ఒక వ్యక్తి నిజముగా ఉపదేశిస్తే, ఎక్కువ నైపుణ్యము, జ్ఞానము అవసరమైయున్నది. ఎందుకు?
7. పౌలు అపొస్తలుడు, బోధకుడు మరియు ఉపదేశకుడు. వీటిలో ఏది కార్య లయ సంబంధమైనది? మిగతా రెండు ఏమిటి?
8. కొరింథు, గలతీయలోని సంఘములు పౌలు హృదయమునుఎలా బద్ధలు చేసినవి?
9. తప్పిపోయిన వారికి ఒక క్రైస్తవుడు బోధించుట ప్రారంభించక ముందు వారి గురించి అతడు నిర్ణయించుకొనవలసినదేమిటి?
10. తప్పిపోయిన వారికి సువార్త ప్రకటించుటలో ఒక క్రైస్తవుని సొంత భాగస్వా మ్యము అతనిని రక్షింపబడినవాడిగా ఉంచుటకు ఎలా పనిచేస్తుంది?
11. పౌలు మరియు ఇతరులు కలిగిలేని అవకాశములుకొన్నిటిని ఇప్పటి బోధకులు కలిగియున్నారు. అవేమిటి?
12. క్రైస్తవులు వ్యక్తిగతముగా సువార్త ప్రకటించక పోవుటకు కారణమేమి?
13. రెండవ కొరింథీ ఉపోద్ఘాతమునందు పౌలు తెలిపిన రెండు మాటలు అవి ఎప్పుడూ కలిసి పనిజేస్తాయి. అవి ఏమిటి?